# Sakshi

సాక్షి

# 16/03/2018

# Page # 12

## చెన్నైలో సూర్యోదయ్ బ్యాంక్ శాఖ

కొరుక్కుపేట: చెన్నై నగరంలో సూర్యోదయ్ స్మాల్ అండ్ ఫైనాన్స్ బ్యాంకు శాఖను ఏర్పాటు చేశారు. ఈ శాఖ బుధ వారం ప్రారంభమైన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో సూర్యోదయ్ మేనేజింగ్ డైరక్టర్ భాస్కర్‌బాబు మాట్లాడుతూ సూర్యోదయ్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉన్న ఈ బ్యాంక్ రిజర్వుబ్యాంక్ అంగీకారంతో పూర్తిస్థాయి సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ( ఎస్ ఎస్ ఎఫ్ బి)గా కార్యకలాపాలు కొనసాగిస్తుందని అన్నారు. తమిళనాడుతో పాటు పుదుచ్చేరి, ఒడిశా, గుజరాత్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలలో 25 శాఖలు వున్నాయని ఆయన తెలిపారు. 2017–18వ సంవత్సరం మూడవ క్వార్టర్లలో 37 శాతం వృద్ధి సాధించిందని తెలిపారు. చెన్నైలో తమ తొలి శాఖను ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉన్నద న్నారు. 2019వ సంవత్సరం లోపు 500లకు అవుట్‌లెట్ లను ప్రారంభించేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. వడ్డీరే ట్లను ఖాతాదారులకు 8.75 శాతం, సీనియర్ సిటిజన్‌లకు వడ్డీ రేటు 9 శాతం ఆఫర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2008వ సంవత్సరంలో ప్రారంభమైన తమ సంస్థ 2015లో ఆర్‌బీఐ లైసెన్స్ ఇచ్చారని తెలియచేశారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంక్ అందిస్తున్న సేవల గురించిన కార్యక లాపాల వివరాల కరపత్రాన్ని భాస్కర్‌బాబు ఆవిష్కరిం చారు.



సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న బ్యాంక్ ఎండీ భాస్కర్‌బాబు